# ద్వితీయోపదేశ కాండము 32వ అధ్యాయము

## ఇశ్రాయేలీయుల వినికిడిలో మోషే కీర్తన

1ఆకాశమండలమా,చెవియొగ్గుము;నేనుమాటలాడుదును.భూమండలమా, నా నోటిమాట వినుము. 2 నా ఉపదేశము వానవలె
కురియును. నా వాక్యము మంచువలెను లేతగడ్డిమీద పడు చినుకువలెను పచ్చికమీద కురియు వర్షమువలెను ఉండును. 3 నేను
యెహోవా నామమును ప్రకటించెదనుమన దేవుని మహాత్మ్యమును కొనియాడుడి. 4 ఆయన ఆశ్రయదుర్గముగా నున్నాడు; ఆయన
కార్యము సంపూర్ణము ఆయన చర్యలన్నియు న్యాయములు ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడుఆయన నీతిపరుడు యథార్థ
వంతుడు 5 వారు తమ్ము చెరుపుకొనిరి; ఆయన పుత్రులు కారు; వారు కళంకులు మూర్ఖతగల వక్రవంశము. 6 బుద్ధిలేని అవివేక
జనమా, ఇట్లు యెహోవాకు ప్రతికారము చేయుదురా?ఆయన నిన్ను సృష్టించిన తండ్రి కాడా?ఆయనే నిన్ను పుట్టించి స్థాపించెను

**Deuteronomy 32** ***The song of Moses. The character of God, The character of Israel.***
32:1 Give ear, O ye heavens, and I will speak; and hear, O earth, the words of my mouth. 32:2 My doctrine shall drop as the rain, my speech shall distil as the dew, as the small rain upon the tender herb, and as the showers upon the grass: 32:3 Because I will publish the name of the LORD: ascribe ye greatness unto our God. 32:4 *He is* the Rock, his work *is* perfect: for all his ways *are* judgment: a God of truth and without iniquity, just and right *is* he. 32:5 They have corrupted themselves, their spot *is* not *the spot* of his children: *they are* a perverse and crooked generation. 32:6 Do ye thus requite the LORD, O foolish people and unwise? *is* not he thy father *that* hath bought thee? hath he not made thee, and established thee?

## ఇశ్రాయేలీయుల క్రూరమైన హేయకృత్యములు;

7పూర్వదినములను జ్ఞాపకము చేసికొనుము తరతరముల సంవత్సరములను తలంచుకొనుమునీ తండ్రిని అడుగుము, అతడు
నీకు తెలుపును;నీ పెద్దలను అడుగుము, వారు నీతో చెప్పుదురు. 8 మహోన్నతుడు జనములకు వారి స్వాస్థ్యములను విభాగించినప్పుడు,
నరజాతులను ప్రత్యేకించినప్పుడుఇశ్రాయేలీయుల లెక్కనుబట్టి ప్రజలకు సరిహద్దులను నియమించెను. 9 యెహోవా వంతు ఆయన జనమే
ఆయన స్వాస్థ్యభాగము యాకోబే. 10 అరణ్య ప్రదేశములోను భీకరధ్వనిగల పాడైన యెడారిలోను వాని కనుగొని ఆవరించి పరామర్శించి
తన కనుపాపనువలె వాని కాపాడెను.పక్షిరాజు తన గూడు రేపి తన పిల్లలపైని అల్లాడుచు 11 రెక్కలు చాపుకొని వాటిని పట్టుకొని తన
రెక్కల మీద వాటిని మోయునట్లుయెహోవా వానిని నడిపించెను 12 యెహోవా మాత్రము వాని నడిపించెను అన్యులయొక్క దేవుళ్లలో
ఏ దేవుడును ఆయనతో కూడ ఉండలేదు 13 భూమియొక్క ఉన్నతస్థలములమీద వాని నెక్కించెను పొలముల పంటవానికి తినిపించెను.
కొండబండనుండి తేనెనుచెకుముకి రాతిబండనుండి నూనెను అతనికి జుర్రించెను. 14 ఆవుమజ్జిగను గొఱ్ఱమేకల పచ్చిపాలను గొఱ్ఱపిల్లల
క్రొవ్వును బాషాను పొట్టేళ్లను మేకలను గోధుమల మెరికెల సారము నీకిచ్చెను.నీవు త్రాగిన మద్యము ద్రాక్షల రసము 15 యెషూరును
క్రొవ్వినవాడై కాలు జాడించెను నీవు క్రొవ్వి బలిసి మందుడవైతివి.వాడు తన్ను పుట్టించిన దేవుని విడిచెను. తన రక్షణ శైలమును
తృణీకరించెను. 16వారు అన్యుల దేవతలచేత ఆయనకు రోషము పుట్టించిరి హేయకృత్యములచేత ఆయనను కోపింపజేసిరి 17వారు
దేవత్వములేని దయ్యములకు తామెరుగని దేవతలకుక్రొత్తగా పుట్టిన దేవతలకుతమ పితరులు భయపడని దేవతలకు బలి అర్పించిరి.
18నిన్ను పుట్టించిన ఆశ్రయదుర్గమును విసర్జించితివి. నిన్ను కనిన దేవుని మరచితివి. 19యెహోవా దానిని చూచెను.తన కుమారుల
మీదను కుమార్తెలమీదను క్రోధపడెను వారిని అసహ్యించుకొనెను. 20 ఆయన ఇట్లనుకొనెను –నేను వారికి విముఖుడనై వారి కడపటి
స్థితి యేమగునో చూచెదనువారు మూర్ఖచిత్తము గలవారు విశ్వాసములేని పిల్లలు. 21 వారు దైవము కానిదానివలన నాకు రోషము
పుట్టించిరితమ వ్యర్థప్రవర్తన వలన నాకు ఆగ్రహము పుట్టించిరికాబట్టి జనము కానివారి వలన వారికి రోషము పుట్టింతునుఅవివేక
జనమువలన వారికి కోపము పుట్టింతును. 22 నీ కోపాగ్ని రగులుకొనునుపాతాళగాధము వరకు అది దహించునుఅది భూమిని దాని
పంటను కాల్చునుపర్వతముల పునాదులను రవలబెట్టును. 23 వారికి ఆపదలను విస్తరింపజేసెదనువారిమీద నా బాణములన్నిటిని
వేసెదను. 24 వారు కరువచేత క్షీణించుదురు మంటచేతను క్రూరమైన హత్యచేతను హరించి పోవుదురు బురదలో ప్రాకు పాముల
విషమును మృగముల కోరలను వారిమీదికి రప్పించెదను. 25 బయట ఖడ్గమును లోపట భయమును యౌవనులను కన్యకలను
శిశువులను నెరిసిన తలవెండ్రుకలు గలవారిని నశింపజేయును. 26 వారిని దూరమునకు చెదరగొట్టెదను27 వారి పేరు మనుష్యులలో
లేకుండ చేసెదనుకొందును వారి విరోధులు నిజము గ్రహింపకుందురేమో – ఇదంతయు యెహోవా చేసినదికాదు మా బలముచేత
వారిని గెలిచిమి అని వారనుకొందురేమో విరోధి గర్వమునకు భయపడి చెదరగొట్టలేదు. 28 వారు ఆలోచనలేని జనమువారిలో వివేచన

లేదు.29 వారు జ్ఞానము తెచ్చుకొని దీని తలపోసి తమ కడవరి స్థితి యోచించుట మేలు.30 తమ ఆశ్రయదుర్గము వారిని అమ్మివేయని
యెడల యెహోవా వారిని అప్పగింపనియెడలఒక్కడు ఎట్లు వేయిమందిని తరుమును? ఇద్దరు ఎట్లు పదివేలమందిని పారదోలుదురు?
31 వారి ఆశ్రయదుర్గము మన ఆశ్రయ దుర్గమువంటిది కాదు ఇందుకు మన శత్రువులే తీర్పరులు. 32 వారి ద్రాక్షావల్లి సొదమ ద్రాక్షా
వల్లి అది గొమొఱ్ఱాపొలములలో పుట్టినది వారి ద్రాక్షపండ్లు పిచ్చి ద్రాక్షపండ్లు వాటి గెలలు చేదైనవి. 33 వారి ద్రాక్షారసము క్రూర
సర్పముల విషము నాగుపాముల క్రూరవిషము 34 ఇది నా యొద్ద మరుగుపడి యుండలేదా?నా నిధులలో ముద్రింపబడి యుండలేదా?
35 వారి కాలుజారుకాలమున పగతీర్చుటయు ప్రతిఫలమిచ్చుటయు నావే; వారి ఆపద్దినము సమీపించును వారి గతి త్వరగా వచ్చును.
36 వారి కాధారము లేకపోవును. 37 నిర్బధింపబడినవాడును స్వతంత్రుడును లేకపోవును యెహోవా చూచును తన సేవకులనుగూర్చి
సంతాపపడును. 38 నిజముగా తన ప్రజలకు తీర్పుచేయును ఆయన –వారి నైవేద్యముల క్రొవ్వును తిని వారి పానీయార్పణమైన
ద్రాక్షారసమును త్రాగినవారి దేవతలేమైరి?వారు ఆశ్రయించిన దుర్గములే లేచి మీకు సహాయము చేయవచ్చును వారు మీకు శరణము
కానియ్యుడి అని చెప్పును. 39 ఇదిగో నేను నేనే దేవుడను నేను తప్ప వేరొక దేవుడు లేడు మృతినొందించువాడను బ్రదికించువాడను
నేనే గాయపరచువాడను స్వస్థపరచువాడను నేనే నా చేతిలోనుండి విడిపించువాడెవడును లేడు40 నేను తళతళలాడు నా ఖడ్గము నూరి
41 నా చేత న్యాయమును పట్టుకొనిన యెడలనా శత్రువులకు ప్రతీకారము కలుగజేసెదనునన్ను ద్వేషించువారికి ప్రతిఫలమిచ్చెదను
రక్తముచేత నా బాణములను మత్తిల్లచేసెదను. 42 చంపబడినవారి రక్తమును చెరపట్టబడినవారి రక్తమును శత్రువులలో వీరుల తలలను
నా ఖడ్గము భక్షించునునేను ఆకాశమ తట్టు నా హస్తమెత్తి నా శాశ్వతజీవము తోడనిపమాణముచేయుచున్నాను.43 జనములారా, ఆయన
ప్రజలతో కూడ ఆనందించుడి.హతులైన తనసేవకులనుబట్టి ఆయన ప్రతిదండన చేయునుతన విరోధులకు ప్రతికారము చేయునుతన
దేశము నిమిత్తమును తన ప్రజల నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేయును.44 మోషేయు నూను కుమారుడైన యెహోషువయు ఈ కీర్తన
మాటలన్నియు ప్రజలకు వినిపించిరి. 45 మరియు మోషే యీ మాటలన్నియు ఇశ్రాయేలీయులందరితో చెప్పి చాలించి 46 మరల
వారితో ఇట్లనెను– మీతో సాక్ష్యముగా నేడు నేను పలికిన మాటలన్నిటిని మీ మనస్సులలో పెట్టుకొని, మీ సంతతివారు ఈ ధర్మశాస్త్ర
వాక్యములన్నిటిని అనుసరించి నడుచుకొనవలెనని వారి కాజ్ఞాపింపవలెను. 47 ఇది మీకు నిరర్థకమైన మాటకాదు, ఇది మీకు జీవమే
. మరియు మీరు స్వాధీనపరచుకొనుటకు యొర్దానును దాటబోవుచున్న దేశములో దీనిని బట్టి మీరు దీర్ఘాయుష్మంతులగుదురు.

***The great things God had done for Israel. The wickedness of Israel.*** 32:7 Remember the days of old,
consider the years of many generations: ask thy father, and he will shew thee; thy elders, and they will tell thee. 32:8 When the
most High divided to the nations their inheritance, when he separated the sons of Adam, he set the bounds of the people
according to the number of the children of Israel. 32:9 For the LORD'S portion *is* his people; Jacob *is* the lot of his inheritance.
32:10 He found him in a desert land, and in the waste howling wilderness; he led him about, he instructed him, he kept him as the
apple of his eye. 32:11 As an eagle stirreth up her nest, fluttereth over her young, spreadeth abroad her wings, taketh them,
beareth them on her wings: 32:12 *So* the LORD alone did lead him, and *there was* no strange god with him. 32:13 He made him
ride on the high places of the earth, that he might eat the increase of the fields; and he made him to suck honey out of the rock,
and oil out of the flinty rock; 32:14 Butter of kine, and milk of sheep, with fat of lambs, and rams of the breed of Bashan, and
goats, with the fat of kidneys of wheat; and thou didst drink the pure blood of the grape. 32:15 But Jeshurun waxed fat, and
kicked: thou art waxen fat, thou art grown thick, thou art covered *with fatness;* then he forsook God *which* made him, and lightly
esteemed the Rock of his salvation. 32:16 They provoked him to jealousy with strange *gods,* with abominations provoked they
him to anger. 32:17 They sacrificed unto devils, not to God; to gods whom they knew not, to new *gods that* came newly up,
whom your fathers feared not. 32:18 Of the Rock *that* begat thee thou art unmindful, and hast forgotten God that formed thee.
32:19 And when the LORD saw *it,* he abhorred *them,* because of the provoking of his sons, and of his daughters. 32:20 And he
said, I will hide my face from them, I will see what their end *shall be:* for they *are* a very froward generation, children in whom
*is* no faith. 32:21 They have moved me to jealousy with *that which is* not God; they have provoked me to anger with their
vanities: and I will move them to jealousy with *those which are* not a people; I will provoke them to anger with a foolish nation.
32:22 For a fire is kindled in mine anger, and shall burn unto the lowest hell, and shall consume the earth with her increase, and
set on fire the foundations of the mountains. 32:23 I will heap mischiefs upon them; I will spend mine arrows upon them. 32:24
*They shall be* burnt with hunger, and devoured with burning heat, and with bitter destruction: I will also send the teeth of beasts
upon them, with the poison of serpents of the dust. 32:25 The sword without, and terror within, shall destroy both the young man
and the virgin, the suckling *also* with the man of gray hairs. 32:26 I said, I would scatter them into corners, I would make the
remembrance of them to cease from among men: 32:27 Were it not that I feared the wrath of the enemy, lest their adversaries
should behave themselves strangely, *and* lest they should say, Our hand is high, and the LORD hath not done all this. 32:28 For
they *are* a nation void of counsel, neither *is there any* understanding in them. 32:29 O that they were wise, *that* they understood
this, *that* they would consider their latter end! 32:30 How should one chase a thousand, and two put ten thousand to flight, except
their Rock had sold them, and the LORD had shut them up? 32:31 For their rock *is* not as our Rock, even our enemies themselves
*being* judges. 32:32 For their vine *is* of the vine of Sodom, and of the fields of Gomorrah: their grapes *are* grapes of gall, their
clusters *are* bitter: 32:33 Their wine *is* the poison of dragons, and the cruel venom of asps. 32:34 *Is* not this laid up in store with
me, *and* sealed up among my treasures? 32:35 To me *belongeth* vengeance, and recompence; their foot shall slide in *due* time: for
the day of their calamity *is* at hand, and the things that shall come upon them make haste. 32:36 For the LORD shall judge his

people, and repent himself for his servants, when he seeth that *their* power is gone, and *there is* none shut up, or left. 32:37 And he shall say, Where *are* their gods, *their* rock in whom they trusted, 32:38 Which did eat the fat of their sacrifices, *and* drank the wine of their drink offerings? let them rise up and help you, *and* be your protection. 32:39 See now that I, *even* I, *am* he, and *there is* no god with me: I kill, and I make alive; I wound, and I heal: neither *is there any* that can deliver out of my hand. 32:40 For I lift up my hand to heaven, and say, I live for ever. 32:41 If I whet my glittering sword, and mine hand take hold on judgment; I will render vengeance to mine enemies, and will reward them that hate me. 32:42 I will make mine arrows drunk with blood, and my sword shall devour flesh; *and that* with the blood of the slain and of the captives, from the beginning of revenges upon the enemy. 32:43 Rejoice, O ye nations, *with* his people: for he will avenge the blood of his servants, and will render vengeance to his adversaries, and will be merciful unto his land, *and* to his people. 32:44 And Moses came and spake all the words of this song in the ears of the people, he, and Hoshea the son of Nun. 32:45 And Moses made an end of speaking all these words to all Israel: 32:46 And he said unto them, Set your hearts unto all the words which I testify among you this day, which ye shall command your children to observe to do, all the words of this law. 32:47 For it *is* not a vain thing for you; because it *is* your life: and through this thing ye shall prolong *your* days in the land, whither ye go over Jordan to possess it.

## మోషే నెబో కొండమీద మృతిబొంద వలెను.

48 ఆ దినమున యెహోవా మోషేతో ఇట్లనెను – 49 యెరికో యెదుటనున్న మోయాబుదేశమందలి అబారీమను ఈ పర్వతము,
అనగా నెబోకొండ యెక్కి నేను ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న కనానుదేశమును చూచి 50 నీ సహోదరుడైన అహరోను
హోరు కొండమీద మృతిబొంది తన స్వజనుల యొద్దకు చేరినట్లు నీవు ఎక్కబోవుచున్న కొండమీద మృతిబొంది నీ స్వజనుల యొద్దకు
చేరుదువు. 51 ఏలయనగా మీరు సీను అరణ్యములో కాదేషు మెరీబా నీళ్లయొద్ద ఇశ్రాయేలీయుల మధ్యను నన్ను పరిశుద్ధపరచక
ఇశ్రాయేలీయుల మధ్యను నామీద తిరుగుబాటు చేసితిరి. 52 ఎదురుగా ఆ దేశమును చూచెదవు కాని నేను ఇశ్రాయేలీయుల
కిచ్చుచున్న ఆ దేశమున నీవు ప్రవేశింపవు.

***Moses to go up mount Nebo to die.*** 32:48 And the LORD spake unto Moses that selfsame day, saying, 32:49 Get thee up into this mountain Abarim, *unto* mount Nebo, which *is* in the land of Moab, that *is* over against Jericho; and behold the land of Canaan, which I give unto the children of Israel for a possession: 32:50 And die in the mount whither thou goest up, and be gathered unto thy people; as Aaron thy brother died in mount Hor, and was gathered unto his people: 32:51 Because ye trespassed against me among the children of Israel at the waters of Meribah-Kadesh, in the wilderness of Zin; because ye sanctified me not in the midst of the children of Israel. 32:52 Yet thou shalt see the land before *thee;* but thou shalt not go thither unto the land which I give the children of Israel.